క్లుప్తంగా

బ్రాండెక్స్‌లో పర్యటించిన కేంద్ర మంత్రి



బ్రాండిక్స్‌లో ఉత్పత్తులపై అక్కడి అధికారులతో మాట్లాడి తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి దర్శన జర్దోష్

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ అపెరల్ పార్కు సిటీని కేంద్ర జైలు శాఖ, రైల్వే సహాయక శాఖ మంత్రి దర్శన జర్దోష్ శుక్రవారం సందర్శించారు. అక్కడ బ్రాండిక్స్ ఉత్పత్తుల తీరును పరిశీలించారు. మహిళా ఉపాధి, విదేశీ ఎగుమతులపై అక్కడి అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. కంపెనీ స్థితిగతులపై ఆరా తీశారు. అంతకు ముందు బ్రాండిక్స్‌కు విచ్చేసిన మంత్రితోపాటు, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింగరావు, పీవీఎన్ మాధవ్‌లకు బ్రాండిక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

మునగపాకలో భారీ వర్షం



మండల సముదాయాలకు వెళ్లే రహదారిలో నిలిచిన వర్షం నీరు

మునగపాక: మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షం వ్యవసాయానికి మేలు చేస్తుందని రైతులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మునగపాక మండల సముదాయానికి వెళ్లే దారిలో వర్షం నీరు నిలిచిపోవడంతో అటు ఉద్యోగులు,ఇటు పలు పనులపై వచ్చేవారు అవస్థలకు గురయ్యారు.

లారీ బోల్తా

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



ప్రమాదానికి గురైన లారీ

యలమంచిలి: మండలంలోని షేకిళ్లపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం రాత్రి టిప్పర్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్పగాయాలైనట్టు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్‌ఐ కె.సన్నిబాబు తెలిపారు.

హరిపాలెం,తిమ్మరాజుపేటలలో వ్యవసాయ బృందం పర్యటన

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు శుక్రవారం పర్యటించారు. హరిపాలెం,తిమ్మరాజుపేట గ్రామాల్లో పర్యటించిన ఈ బృందం సభ్యులు వరిలో దమ్ము వేసుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చెరకులో కలుపు నివారణ, పసుపు ఆకు తెగులు నివారణ చర్యలపై స్థానిక రైతులకు వివరించారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాస్త్రవేత్త రమణమూర్తి, కొక్కిరాపల్లి ఏబీఎం శిరీష, అనకాపల్లి డీఆర్‌సీ ఏవో విజేత,యలమంచిలి ఏడీఏ రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



మొక్కలు నాటుతున్న సిబ్బంది

మునగపాక: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.తమ్మిరాజు, కె.వి.రమణ కోరారు. స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాటిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోలన్నారు. సంస్థ వ్యవస్థాపకులు ఎ.వి.ఎస్. మూర్తి, ఉపాధ్యాయిని ఆశ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షకు సర్వం సిద్ధం

- నేటి నుంచి వైద్య శిబిరాలు
- ఉచితంగా పరీక్షలు, మందుల పంపిణీ



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎంపీడీవో మన్మథరావు



మునగపాక మండలంలోని ఉమ్మలాడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నక్కపల్లి: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం గ్రామాల్లోనే అందించాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. శిబిరాల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. నక్కపల్లి మండలానికి సంబంధించి వేంపాడులో మొదటిగా ఈ వైద్యశిబిరం నిర్వహిస్తారు. జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా 15 రోజులు ఇంటింటా సర్వే నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పీహెచ్‌సీల వైద్యులు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ వెళ్లి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌లో వారి వివరాలు నమోదు చేశారు. ఇలా గుర్తించిన వారందరికీ టోకెన్ జనరేట్ చేశారు. వీరందరికీ సచివాలయం పరిధిలో నిర్వహించే వైద్య శిబిరంలో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ టీబీ, యూరిన్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నారు. గొడిచర్ల పీహెచ్‌సీకి చెందిన ఇద్దరు వైద్యులపాటు కేజీహెచ్ నుంచి మరో ఇద్దరు వైద్యనిపుణులు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారు. పీహెచ్‌సీకి చెందిన ల్యాబ్‌టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలు శిబిరంలో విధులు నిర్వహిస్తారు. శిబిరానికి హాజరయ్యే వారికోసం ప్రత్యేకంగా షామియానాలు, తాగునీటి సదుపాయం పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచుతారు. సాధారణ వ్యాధులతోపాటు గుండె, కిడ్నీ, కాలేయం, ఆర్థోపెడిక్, రక్తహీనత తదితర వ్యాధులకు కూడా పరీక్షలు జరుపుతారు . ఇక్కడ నయంకాని వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం కింద నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నయం చేసేందుకు సిఫారసు చేస్తారు. ఈమెగా వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ మురళీ కృష్ణారెడ్డి కోరారు.

నక్కపల్లి మండలంలో వైద్య శిబిరాల వివరాలు

నక్కపల్లి మండలంలోఈ నెల 30న వేంపాడులో మొదటి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. అక్టోబరు 3న డీఎల్‌పురం, 4న నక్కపల్లి, 5న రేబాక, 6న ఉపమాక, 7న బంగారయ్యపేట, 9న జానకయ్యపేట, 10న దేవవరం, 11న పెద బోదిగల్లం, 12న డొంకాడ, 16న చినదొడ్డిగల్లు, 17న నక్కపల్లి-2, 18న ఉద్దండపురం, 19న నక్కపల్లి-1, 20న అమలాపురం, 21న చందనాడ, 24న రాజయ్యపేట, 25న చినదొడ్డిగల్లు-2, 26న కాగిత, 27న జానకయ్యపేట-2, 28న దోసలపాడు సచివాలయాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తారు.

పాయకరావుపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 30 నుంచి గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిపుణులైన వైద్యులు ఈ శిబిరాల్లో సేవలందిస్తారని చెప్పారు. అవసరమైతే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డిని అందరూ ఆశీర్వదించి, మళ్లీ సీఎంను చేయాలని కోరారు.

కోటవురట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నట్టు ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు శుక్రవారం తెలిపారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో రెండు బృందాలు శిబిరాలను నిర్వహిస్తాయని చెప్పారు. శనివారం తంగేడు, వచ్చే నెల 4న కోటవురట్ల-1, 5న రామచంద్రపాలెం, 6న పాములవాక, 7న సుంకపూరు, 9న బోడపాలెం, 10న పందూరు, 12న కోటవురట్ల-2, 16న రాజుపేట, 18న లింగాపురం, 19న చౌడువాడ, 20న కైలాసపట్నం, 21న అన్నవరం, 25న కె.వెంకటాపురం, 26న యండపల్లి, 27న బి.కె.పల్లి, 28న చినబొడ్డేపల్లి,31న పి.కె.పల్లిలో జరుగుతాయని తెలిపారు.

మునగపాక: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంపీడీవో మన్మథరావు తెలిపారు. ఏర్పాట్లపై స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి విమలగిరితో ఆయన చర్చించారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం జరుగుతుందని మన్మథరావు తెలిపారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రత్యేక అతిథిగా కార్యక్రమానికి హాజరవుతారన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, సచివాలయ కార్యదర్శి శివ, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో రామ చంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఎస్.రాయవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హాజరవుతారని తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయనున్నట్టు వారు చెప్పారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు.

మండలంలోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలకు నిర్వహించిన ఈ సమావేశంలో మండల వైద్యాధికారి అలేఖ్య విధి విధానాలు వివరించారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జిలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రాధాన్యత, లక్ష్యాలను వివరించారు.ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ భర్త కోన లచ్చన్నాయుడు,మండలంలోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఖాజీపాలెంలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఖాజీపాలెంలో ప్రారంభించనున్నారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

మహనీయులను స్మరిస్తూ 'నాభూమి- నాదేశం'



కె.వెంకటాపురంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



ఉమ్మలాడలో సేకరించిన మట్టిని అధికారులకు అందజేస్తున్న నాయకులు



ధార భోగాపురంలో విద్యార్థుల ర్యాలీ



వమ్మవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోటవురట్ల: దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ 'నాభూమి-నాదేశం' కార్యక్రమాన్ని కె.వెంకటాపురంలో శుక్రవారం నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు త్యాగమూర్తుల ఫొటోలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి మహనీయులకు జేజేలు పలికారు. హెచ్‌ఎం అల్లావుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలోని ఉమ్మలాడలో శుక్రవారం నాభూమి-నా దేశం కార్యక్రమం వాతావరణంలో నిర్వహించారు. కొద్ది రోజులుగా గ్రామంలో సేకరించిన మట్టిని సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మ(ఎస్‌ఆర్), ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నేతృత్వంలో ర్యాలీగా తీసుకెళ్లి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాభూమి-నా దేశం కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. ఉప సర్పంచ్ మందా రాము, సచివాలయ కన్వీనర్ సూరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: ధార భోగాపురంలో శుక్రవారం నా భూమి- నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మట్టి, బియ్యం, ఇతర సామగ్రి సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కమల ప్రియ, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: వమ్మవరంలో నా భూమి - నా దేశం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మహనీయుల చిత్రపటాలతో విద్యార్థులు ర్యాలీ జరిపి, మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు

పూడిమడక జెట్టీ, బ్రాండిక్స్ ఉద్యోగుల సమస్యలపై వినతి



కేంద్ర మంత్రి జర్దోష్‌తో బీజేపీ నేతలు

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలకేంద్రం అచ్యుతాపురానికి వచ్చిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి దర్శన్ జర్దోష్‌ను అచ్యుతాపురం బీజేపీ నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మంత్రికి వినతి పత్రం అందజేశారు. పూడిమడక జెట్టీ నిర్మాణానికి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బ్రాండిక్స్‌లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో యలమంచిలి బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు,మేరుగు కాసుబాబు ఉన్నారు.

కేంద్ర మంత్రి దృష్టికి చేనేత కార్మికుల సమస్యలు

అచ్యుతాపురం వచ్చిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి దర్శన్ జర్దోష్ దృష్టికి చేనేత కార్మికుల సమస్యలను తీసుకువెళ్లినట్టు భద్రావతి వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు మాడెం సూరి అప్పారావు తెలిపారు. శుక్రవారం బ్రాండిక్స్‌లో పర్యటించిన మంత్రికి పలు సమస్యల గురించి వివరించినట్టు చెప్పారు. చేనేత కార్మికులక ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్టు ఆయన తెలిపారు.

మహా జనసభ నేడు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా జనసభ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వి.వి.రమణ సహకార భవనంలో నిర్వహించనున్నట్లు సంఘం చైర్మన్ కాండ్రేగుల కృష్ణ అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో 2022-23 సంవత్సరానికి సంబంధించి సంఘం లావాదేవాలు, 2023-24ఏడాదిలో చేపట్టాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సంఘం సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

బై.. బై గణేశా

ఘనంగా నిమజ్జనోత్సవాలు



దేవతామూర్తుల అలంకరణలు



అడ్డురోడ్డులో పూజ చేస్తున్న మహిళలు

మునగపాక: మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఒంపోలులో గురువారం రాత్రి వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, దేవతామూర్తుల అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.డీజే సౌండ్‌ల మధ్య ఊరేగింపుగా వినాయక విగ్రహాలను తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. పలు చోట్ల భారీ అన్న సమారాధనలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో గణపతి పూజ

ఎస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డులోని రేవుపోలవరం రోడ్డులో గణపతి మండపం వద్ద గురువారం రాత్రి మహిళలు 21 రకాల పత్రాలతో పూజ నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పూజకు అవసరమైన పత్రి, పుష్పాలు సమకూర్చారు. అర్చకులు శర్మ సంప్రదాయబద్ధంగా పూజ చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం



సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

అనకాపల్లిటౌన్ : జీవీఎంసీ విలీన గ్రామం కేఎస్‌ఆర్ పేట శ్రీ సీతారామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం శుక్రవారం నిర్వహించారు. విశాఖ జిల్లా హిందూ ధర్మప్రచార పరిషత్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది దంపతులు స్వామివారి వ్రతంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు చల్లా సూర్యనారాయణ, పి.వి.రామారావు, అర్చకులు లక్ష్మీనారాయణ, సీతారామ మహిళా సేవా సంఘం వ్యవస్థాపకుడు చూచుకొండ రమణ, దంపతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం

సాక్షి, అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలోని పార్టీ మండల అధ్యక్షులను నియమించారు. ఈమేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.



శీరం నర్సింహమూర్తి (నక్కపల్లి)



చిక్కాల రామారావు (పాయకరావుపేట)



బొలిశెట్టి గోవిందరావు (ఎస్.రాయవరం)



కిల్లాడ శ్రీనివాసరావు (కోటవురట్ల)



ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు (మునగపాక)



పిన్నంరాజు రాధా సుందర సుబ్బరాజు (కిషోర్) (రాంబిల్లి)



బొద్దాపు ఎర్రయ్యదొర (యలమంచిలి మున్సిపాలిటీ)



కొల్లి త్రినాథ్ (యలమంచిలి రూరల్)

జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్షతో రైతులకు మేలు



రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ

మనవగపాక: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణతో కలిసి ఆమె శుక్రవారం రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన భూరక్ష పథకం ద్వారా రైతుల మధ్య వివాదాలకు చెక్ పడుతుందన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఈ పథకం దోహదపడుతుందన్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు,వీఆర్‌వో హిమబిందు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం సార్



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డ్రైవర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటవురట్ల: వైఎస్సార్ వాహనమిత్ర నగదు లబ్ధిదారుల అకౌంట్లలో జమకావడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ కష్టాలను గుర్తించి ఏటా నగదు జమచేసి ఆదుకోవడంతో కొండంత ధైర్యంగా ఉందని పలువురు ఆటో డ్రైవర్లు తెలిపారు. పలు గ్రామాల్లోని డ్రైవర్లు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం పక్కన ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్లు చిట్టిబాబు, పైల నాని, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు రామసత్యనారాయణ, యువరాజు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నక్కపల్లి: భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవాసంస్థ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, భగవాన్, కక్కిరాల సురేష్‌ల ఆధ్వర్యంలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8, 9, 10 విద్యార్థులకు ఆచార్యదేవోభవ అనే అంశంపై ఈ పోటీలు నిర్వహించినట్టు తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు తెలిపారు. ప్రతిభ చూపిన వారిని మండల, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఎంపిక చేస్తారని తెలిపారు. వచ్చే నెల 15న మండలస్థాయిలోను, 25న జిల్లాస్థాయిలోను, నవంబర్ 5 రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి మొదటి మూడుస్థానాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, పతకం, బహుమతులు ఇచ్చి సత్కరించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్.సత్యనారాయణ, ఆచార్యులు ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువపై వంతెన నిర్మాణానికి వినతి



అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

మునగపాక: తమ పొలాలకు వెళ్లేందుకు అనువుగా ఉండేలా సాగునీటి కాలువపై వంతెన నిర్మించాలని కోరుతూ అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఆధ్వర్యంలో పలువురు రైతులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అరబుపాలెం గ్రామానికి వెళ్లే దారిలో ఎడమవైపు తమ పొలాలు ఉన్నాయన్నారు. పండిన పంట తీసుకువచ్చేందుకు మూడు కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోయారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆడారి కాశీబాబు,పెంటకోట జగ్గప్పారావు, పెంటకోట జోగినాయుడు, ఆడారి శ్రీరాములు, ఆడారి శంకర్,ఆడారి శేఖర్, ఆడారి భాస్కరరావు, పెంటకోట జగన్నాథం తదితరులున్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభం



గవర్ల అనకాపల్లిలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మంగవేణి,ఎంపీటీసీ వెంకటలక్ష్మి

మునగపాక: తోటాడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ దొడ్డి మంగవేణి తెలిపారు. పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయనున్న ఔటర్ రింగ్ రోడ్డు పనులను శుక్రవారం ఆమె స్థానిక ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు లేకపోవడంతో రాకపోకలు సాగించే వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పంచాయతీ ద్వారా నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ ఇస్మాయిల్,మళ్ల ఈశ్వరరావు, దొడ్డి కోటేశ్వరరావు,ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాము, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బ్రాండెక్స్‌లో పర్యటించిన కేంద్ర మంత్రి



బ్రాండిక్స్‌లో ఉత్పత్తులపై అక్కడి అధికారులతో మాట్లాడి తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి దర్శన జర్దోష్

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ అపెరల్ పార్కు సిటీని కేంద్ర జైలు శాఖ, రైల్వే సహాయక శాఖ మంత్రి దర్శన జర్దోష్ శుక్రవారం సందర్శించారు. అక్కడ బ్రాండిక్స్ ఉత్పత్తుల తీరును పరిశీలించారు. మహిళా ఉపాధి, విదేశీ ఎగుమతులపై అక్కడి అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. కంపెనీ స్థితిగతులపై ఆరా తీశారు. అంతకు ముందు బ్రాండిక్స్‌కు విచ్చేసిన మంత్రితోపాటు, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింగరావు, పీవీఎన్ మాధవ్‌లకు బ్రాండిక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

మునగపాకలో భారీ వర్షం



మండల సముదాయాలకు వెళ్లే రహదారిలో నిలిచిన వర్షం నీరు

మునగపాక: మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షం వ్యవసాయానికి మేలు చేస్తుందని రైతులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మునగపాక మండల సముదాయానికి వెళ్లే దారిలో వర్షం నీరు నిలిచిపోవడంతో అటు ఉద్యోగులు,ఇటు పలు పనులపై వచ్చేవారు అవస్థలకు గురయ్యారు.

లారీ బోల్తా

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



ప్రమాదానికి గురైన లారీ

యలమంచిలి: మండలంలోని షేక్లిపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం రాత్రి టిప్పర్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్పగాయాలైనట్టు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్‌ఐ కె.సన్నిబాబు తెలిపారు.

హరిపాలెం,తిమ్మరాజుపేటలలో వ్యవసాయ బృందం పర్యటన

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు శుక్రవారం పర్యటించారు. హరిపాలెం,తిమ్మరాజుపేట గ్రామాల్లో పర్యటించిన ఈ బృందం సభ్యులు వరిలో దమ్ము వేసుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చెరకులో కలుపు నివారణ, పసుపు ఆకు తెగులు నివారణ చర్యలపై స్థానిక రైతులకు వివరించారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాస్త్రవేత్త రమణమూర్తి, కొక్కిరాపల్లి ఏబీఎం శిరీష, అనకాపల్లి డీఆర్‌సీ ఏవో విజేత,యలమంచిలి ఏడీఏ రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



మొక్కలు నాటుతున్న సిబ్బంది

మునగపాక: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.తమ్మిరాజు, కె.వి.రమణ కోరారు. స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాటిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోలన్నారు. సంస్థ వ్యవస్థాపకులు ఎ.వి.ఎస్. మూర్తి, ఉపాధ్యాయిని ఆశ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షకు సర్వం సిద్ధం

- నేటి నుంచి వైద్య శిబిరాలు
- ఉచితంగా పరీక్షలు, మందుల పంపిణీ

నక్కపల్లి: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం గ్రామాల్లోనే అందించాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. శిబిరాల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. నక్కపల్లి మండలానికి సంబంధించి వేంపాడులో మొదటిగా ఈ వైద్యశిబిరం నిర్వహిస్తారు. జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా 15 రోజులు ఇంటింటా సర్వే నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పీహెచ్‌సీల వైద్యులు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ వెళ్లి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌లో వారి వివరాలు నమోదు చేశారు. ఇలా గుర్తించిన వారందరికీ టోకెన్ జనరేట్ చేశారు. వీరందరికీ సచివాలయం పరిధిలో నిర్వహించే వైద్య శిబిరంలో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ టీబీ, యూరిన్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నారు. గొడిచర్ల పీహెచ్‌సీకి చెందిన ఇద్దరు వైద్యులపాటు కేజీహెచ్ నుంచి మరో ఇద్దరు వైద్యనిపుణులు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారు. పీహెచ్‌సీకి చెందిన ల్యాబ్‌టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలు శిబిరంలో విధులు నిర్వహిస్తారు. శిబిరానికి హాజరయ్యే వారికోసం ప్రత్యేకంగా షామియానాలు, తాగునీటి సదుపాయం పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచుతారు. సాధారణ వ్యాధులతోపాటు గుండె, కిడ్నీ, కాలేయం, ఆర్థోపెడిక్, రక్తహీనత తదితర వ్యాధులకు కూడా పరీక్షలు జరుపుతారు . ఇక్కడ నయంకాని వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం కింద నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నయం చేసేందుకు సిఫారసు చేస్తారు. ఈమెగా వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ మురళీ కృష్ణా రెడ్డి కోరారు.

నక్కపల్లి మండలంలో వైద్య శిబిరాల వివరాలు

నక్కపల్లి మండలంలోఈ నెల 30న వేంపాడులో మొదటి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. అక్టోబరు 3న డీఎల్‌పురం, 4న నక్కపల్లి, 5న రేబాక, 6న ఉపమాక, 7న బంగారయ్యపేట, 9న జానకయ్యపేట, 10న దేవవరం, 11న పెద బోదిగల్లం, 12న డొంకాడ, 16న చినదొడ్డిగల్లు, 17న నక్కపల్లి-2, 18న ఉద్దండపురం, 19న నక్కపల్లి-1, 20న అమలాపురం, 21న చందనాడ, 24న రాజయ్యపేట, 25న చినదొడ్డిగల్లు-2, 26న కాగిత, 27న జానకయ్యపేట-2, 28న దోసలపాడు సచివాలయాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తారు.



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పాయకరావుపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గపల్లి సాయిబాబా తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోమన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 30 నుంచి గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిపుణులైన వైద్యులు ఈ శిబిరాల్లో సేవలందిస్తారని చెప్పారు. అవసరమైతే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డిని అందరూ ఆశీర్వదించి, మళ్లీ సీఎంను చేయాలని కోరారు.

కోటవురట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నట్లు ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు శుక్రవారం తెలిపారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో రెండు బృందాలు శిబిరాలను నిర్వహిస్తాయని చెప్పారు. శనివారం తంగేడు, వచ్చే నెల 4న కోటవురట్ల-1, 5న రామచంద్రపాలెం, 6న పాములవాక, 7న సుంకపూరు, 9న బోడపాలెం, 10న పందూరు, 12న కోటవురట్ల-2, 16న రాజుపేట, 18న లింగాపురం, 19న చౌడువాడ, 20న కైలాసపట్నం, 21న అన్నవరం, 25న కె.వెంకటాపురం, 26న యండపల్లి, 27న బి.కె.పల్లి, 28న చినబొడ్డేపల్లి,31న పి.కె.పల్లిలో జరుగుతాయని తెలిపారు.

మునగపాక: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంపీడీవో మన్మథరావు తెలిపారు. ఏర్పాట్లపై స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి విమలగిరితో ఆయన చర్చించారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం జరుగుతుందని మన్మథరావు తెలిపారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రత్యేక అతిథిగా కార్యక్రమానికి హాజరవుతారన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, సచివాలయ కార్యదర్శి శివ, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎంపీడీవో మన్మథావు



మునగపాక మండలంలోని ఉమ్మలాడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎస్.రాయవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఎస్.రాయవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హాజరవుతారని తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయనున్నట్టు వారు చెప్పారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు.

మండలంలోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలకు నిర్వహించిన ఈ సమావేశంలో మండల వైద్యాధికారి అలేఖ్య విధి విధానాలు వివరించారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జిలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రాధాన్యత, లక్ష్యాలను వివరించారు.ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ భర్త కోన లచ్చన్నాయుడు,మండలంలోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఖాజీపాలెంలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఖాజీపాలెంలో ప్రారంభించనున్నారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

మహనీయులను స్మరిస్తూ 'నాభూమి- నాదేశం'



కె.వెంకటాపురంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



ఉమ్మలాడలో సేకరించిన మట్టిని అధికారులకు అందజేస్తున్న నాయకులు



ధార భోగాపురంలో విద్యార్థుల ర్యాలీ



వమ్మవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోటవురట్ల: దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ 'నాభూమి-నాదేశం' కార్యక్రమాన్ని కె.వెంకటాపురంలో శుక్రవారం నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు త్యాగమూర్తుల ఫొటోలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి మహనీయులకు జేజేలు పలికారు. హెచ్‌ఎం అల్లావుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలోని ఉమ్మలాడలో శుక్రవారం నాభూమి-నా దేశం కార్యక్రమం వాతావరణంలో నిర్వహించారు. కొద్ది రోజులుగా గ్రామంలో సేకరించిన మట్టిని సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మ(ఎస్ఆర్), ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నేతృత్వంలో ర్యాలీగా తీసుకెళ్లి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాభూమి-నా దేశం కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. ఉప సర్పంచ్ మందా రాము, సచివాలయ కన్వీనర్ సూరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: ధార భోగాపురంలో శుక్రవారం నా భూమి- నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మట్టి, బియ్యం, ఇతర సామగ్రి సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కమల ప్రియ, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: వమ్మవరంలో నా భూమి - నా దేశం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మహనీయుల చిత్రపటాలతో విద్యార్థులు ర్యాలీ జరిపి, మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు

పూడిమడక జెట్టీ, బ్రాండిక్స్ ఉద్యోగుల సమస్యలపై వినతి



కేంద్ర మంత్రి జర్దోష్‌తో బీజేపీ నేతలు

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలకేంద్రం అచ్యుతాపురానికి వచ్చిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి దర్శన్ జర్దోష్‌ను అచ్యుతాపురం బీజేపీ నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మంత్రికి వినతి పత్రం అందజేశారు. పూడిమడక జెట్టీ నిర్మాణానికి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బ్రాండిక్స్‌లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో యలమంచిలి బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు,మేరుగు కాసుబాబు ఉన్నారు.

కేంద్ర మంత్రి దృష్టికి చేనేత కార్మికుల సమస్యలు

అచ్యుతాపురం వచ్చిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి దర్శన్ జర్దోష్ దృష్టికి చేనేత కార్మికుల సమస్యలను తీసుకువెళ్లినట్టు భద్రావతి వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు మాడెం సూరి అప్పారావు తెలిపారు. శుక్రవారం బ్రాండిక్స్‌లో పర్యటించిన మంత్రికి పలు సమస్యల గురించి వివరించినట్టు చెప్పారు. చేనేత కార్మికులక ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్టు ఆయన తెలిపారు.

మహా జనసభ నేడు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా జనసభ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వి.వి.రమణ సహకార భవనంలో నిర్వహించనున్నట్లు సంఘం చైర్మన్ కాండ్రేగుల కృష్ణ అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో 2022-23 సంవత్సరానికి సంబంధించి సంఘం లావాదేవాలు, 2023-24ఏడాదిలో చేపట్టాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సంఘం సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

బై.. బై గణేశా

ఘనంగా నిమజ్జనోత్సవాలు

మునగపాక: మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఒంపోలులో గురువారం రాత్రి వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, దేవతామూర్తుల అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.డీజే సౌండ్‌ల మధ్య ఊరేగింపుగా వినాయక విగ్రహాలను తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. పలు చోట్ల భారీ అన్న సమారాధనలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో గణపతి పూజ

ఎస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డులోని రేవుపోలవరం రోడ్డులో గణపతి మండపం వద్ద గురువారం రాత్రి మహిళలు 21 రకాల పత్రాలతో పూజ నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పూజకు అవసరమైన పత్రి, పుష్పాలు సమకూర్చారు. అర్చకులు శర్మ సంప్రదాయబద్ధంగా పూజ చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



దేవతామూర్తుల అలంకరణలు



అడ్డురోడ్డులో పూజ చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం

అనకాపల్లిటౌన్ : జీవీఎంసీ విలీన గ్రామం కేఎన్ఆర్ పేట శ్రీ సీతారామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం శుక్రవారం నిర్వహించారు. విశాఖ జిల్లా హిందూ ధర్మప్రచార పరిషత్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది దంపతులు స్వామివారి వ్రతంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు చల్లా సూర్యనారాయణ, పి.వి.రామారావు, అర్చకులు లక్ష్మీనారాయణ, సీతారామ మహిళా సేవా సంఘం వ్యవస్థాపకుడు చూచుకొండ రమణ, దంపతులు పాల్గొన్నారు.



సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం

సాక్షి, అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలోని పార్టీ మండల అధ్యక్షులను నియమించారు. ఈమేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.



శీరం నర్సింహమూర్తి (నక్కపల్లి)



చిక్కాల రామారావు (పాయకరావుపేట)



బొలిశెట్టి గోవిందరావు (ఎస్.రాయవరం)



కిల్లాడ శ్రీనివాసరావు (కోటవురట్ల)



ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు (మునగపాక)



పిన్నంరాజు రాధా సుందర సుబ్బరాజు (కిషోర్) (రాంబిల్లి)



బొద్దాపు ఎర్రయ్యదొర (యలమంచిలి మున్సిపాలిటీ)



కొల్లి త్రినాథ్ (యలమంచిలి రూరల్)

జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్షతో రైతులకు మేలు

మునగపాక: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణతో కలిసి ఆమె శుక్రవారం రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన భూరక్ష పథకం ద్వారా రైతుల మధ్య వివాదాలకు చెక్ పడుతుందన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఈ పథకం దోహదపడుతుందన్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు,వీఆర్‌వో హిమబిందు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ

థ్యాంక్యూ సీఎం సార్

కోటవురట్ల: వైఎస్సార్ వాహనమిత్ర నగదు లబ్ధిదారుల అకౌంట్లలో జమకావడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ కష్టాలను గుర్తించి ఏటా నగదు జమచేసి ఆదుకోవడంతో కొండంత ధైర్యంగా ఉందని పలువురు ఆటో డ్రైవర్లు తెలిపారు. పలు గ్రామాల్లోని డ్రైవర్లు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం పక్కన ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్లు చిట్టిబాబు, పైల నాని, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు రామసత్యనారాయణ, యువరాజు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డ్రైవర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నక్కపల్లి: భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవాసంస్థ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, భగవాన్, కక్కిరాల సురేష్‌ల ఆధ్వర్యంలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8, 9, 10 విద్యార్థులకు ఆచార్యదేవోభవ అనే అంశంపై ఈ పోటీలు నిర్వహించినట్టు తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు తెలిపారు. ప్రతిభ చూపిన వారిని మండల, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఎంపిక చేస్తారని తెలిపారు. వచ్చే నెల 15న మండలస్థాయిలోను, 25న జిల్లాస్థాయిలోను, నవంబర్ 5 రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి మొదటి మూడుస్థానాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, పతకం, బహుమతులు ఇచ్చి సత్కరించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్.సత్యనారాయణ, ఆచార్యులు ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సాగునీటి కాలువపై వంతెన నిర్మాణానికి వినతి

మునగపాక: తమ పొలాలకు వెళ్లేందుకు అనువుగా ఉండేలా సాగునీటి కాలువపై వంతెన నిర్మించాలని కోరుతూ అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఆధ్వర్యంలో పలువురు రైతులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అరబుపాలెం గ్రామానికి వెళ్లే దారిలో ఎడమవైపు తమ పొలాలు ఉన్నాయన్నారు. పండిన పంట తీసుకువచ్చేందుకు మూడు కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోయారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆడారి కాశీబాబు,పెంటకోట జగ్గప్పారావు, పెంటకోట జోగినాయుడు, ఆడారి శ్రీరాములు, ఆడారి శంకర్,ఆడారి శేఖర్, ఆడారి భాస్కరరావు, పెంటకోట జగన్నాథం తదితరులున్నారు.



అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

ఔటర్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభం

మునగపాక: తోటాడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ దొడ్డి మంగవేణి తెలిపారు. పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయనున్న ఔటర్ రింగ్ రోడ్డు పనులను శుక్రవారం ఆమె స్థానిక ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు లేకపోవడంతో రాకపోకలు సాగించేవారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పంచాయతీ ద్వారా నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ ఇస్మాయిల్,మళ్ల ఈశ్వరరావు, దొడ్డి కోటేశ్వరరావు,ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాము, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



గవర్ల అనకాపల్లిలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మంగవేణి,ఎంపీటీసీ వెంకటలక్ష్మి